ప్రతినోటా 'జగనన్నే మా భవిష్యత్తు'


గుంతకల్లుటౌన్: ప్రభుత్వ పనితీరుపై ఆరాతీస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని


పెద్దపప్పూరులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నాయకులు


పుట్లూరులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న నాయకులు

గుంతకల్లుటౌన్: 'సంక్షేమ క్యాలెండర్ ప్రకారం నాలుగేళ్లుగా సంక్షేమ పథకాలను అందిస్తున్న జగనన్నే మాకు భవిష్యత్తు' అని ప్రజలు సంతోషాన్ని పంచుకుంటున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని తెలిపారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఆమె గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో కలిసి శనివారం పట్టణంలోని 28వ వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందాయా అని ఆరాతీశారు. ప్రభుత్వ పాలనపై వారి అభిప్రాయాలను సేకరించారు. ప్రభుత్వ పాలన పట్ల సంతృప్తికరంగా ఉంటేనే మా నమ్మకం నువ్వే జగన్ అన్న స్టిక్కర్లు అతికించుకోవాలని ఆమె కోరారు. అనంతరం వారి సెల్‌ఫోన్ల నుంచి మిస్డ్ కాల్ ఇచ్చారు.

పెద్దపప్పూరు: వైఎస్సార్‌సీపీ అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి సీఎం వైఎస్ జగన్‌కు మరోసారి ఓటు వేయాలని వైఎస్సార్ సీపీ నాయకులు ప్రజలను కోరారు. మండల కేంద్రంలో శనివారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల ఆమోదంతో సీఎం జగన్ స్టిక్కర్లను ప్రతి ఇంటికీ అతికించారు. ఎంపీపీ రామ్మూర్తిరెడ్డి, ఉపాధ్యక్షులు రామిరెడ్డి, పార్లమెంట్ జిల్లా జనరల్ సెక్రటరీ రవి ప్రసాద్ రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు హాజీవలి, సీనియర్ నేత ముచ్చుకోట అమర్ నాథ్ రెడ్డి, ఎంపీటీసీ మేకల సరోజ, సర్పంచు ఓబులమ్మ, నాయకులు జనార్దన్‌రెడ్డి, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

యల్లనూరు: మండలంలో అన్ని పంచాయతీల్లో శనివారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం విజయవంతంగా సాగింది. ప్రజాప్రతినిధులు, గృహసారథులు, వలంటీర్లు ఇంటింటా తిరిగి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై వివరించారు. వెన్నపూసపల్లిలో జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి, బుక్కాపురంలో ఎంపీపీ గంగదేవి కార్యక్రమం చేపట్టారు.

యాడికి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఏమైనా మంచి జరిగింటే వైఎస్సార్‌సీపీని ఆదరించండి అంటూ మండల సచివాలయాల కన్వీనర్ శివప్రసాద్, వేములపాడు, గుడిపాడు వైఎస్సార్‌సీపీ నాయకులు రసూల్, సాంబ శివుడు, దండు రాముడు ప్రజలను కోరారు. మండల కేంద్రం, వేములపాడు, గుడిపాడులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని శనివారం వారు నిర్వహించారు.

పుట్లూరు: పుట్లూరు, తక్కళ్లపల్లి, వెంగన్నపల్లి, కడవకల్లు, కుమ్మనమల తదితర గ్రామాల్లో శనివారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి గత ప్రభుత్వానికి, జగనన్న పాలనకు గల వ్యత్యాసాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు.

పామిడి: ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో కలిసి సమన్వయంతో పని చేయాలని వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల రూరల్ సచివాలయాల కన్వీనర్లు బీ ఆసిఫ్, ఎం కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం పామిడి, ఖాదర్‌పేట, దేవరపల్లిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ నాల్గో వార్డు ఇన్‌ఛార్జ్ ఈశ్వర్‌రెడ్డి, నాయకులుశివయ్య, ఓబులేసు, సూరి, మాజీ సర్పంచ్ బయపరెడ్డి, ఓబులేసు, రామకృష్ణారెడ్డి, రమణారెడ్డి, దామోదర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: తిమ్మాపురం, పాతకొత్తచెరువు, పులగుట్టపల్లి పెద్దతండా, కసాపురం గ్రామాల్లో శనివారం జగనన్నే మా భవిష్యత్తు ర్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

తాడిపత్రి అర్బన్: జగనన్నతోనే భావితరాల భవిష్యత్తని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని శనివారం స్థానిక నేతలతో కలిసి ఆయా వార్డులకు చెందిన గృహసారథులు, కన్వీనర్లు , వలంటీర్లు నిర్వహించారు.ఈసందర్భంగా వారు గడప గడపకూ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మేలును వివరించారు. చంద్రబాబు ప్రభుత్వానికి, వైఎస్.జగన్ ప్రభుత్వానికి ఉన్న తేడాను తెలియజేశారు.

పెద్దవడుగూరు : బుర్నాకుంట, క్రిష్టిపాడు గ్రామాల్లో శనివారం సచివాలయ కన్వీనర్లు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోన్ని ప్రతి గడపకు తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. వైస్ ఎంపీపీ హరినాథరెడ్డి, నాయకులు మల్లీశ్వరెడ్డి, వేణుగోపాల్, నాగరాజు, మంజు, క్రిష్టిపాడు సర్పంచ్ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఈద్గా మైదానం శుభ్రం


పనులను పర్యవేక్షిస్తున్న చైర్‌పర్సన్

గుత్తి: పట్టణంలోని మస్రో సత్రం సమీపంలో ఉన్న ఈద్గా మైదానంలో శనివారం మున్సిపల్ సిబ్బంది క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అపరిశుభ్రంగా ఉన్న ఈద్గా మైదానాన్ని పరిశుభ్రంగా చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్ బీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగయ్య పనులను కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ పీరా, పట్టణ సచివాలయ కన్వీనర్ రంగస్వామి, వార్డు ఇన్‌చార్జ్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

యజమానిపై పెంపుడు కుక్క దాడి

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లోని యజమాని అజయ్‌పై పెంపుడు కుక్క దాడి చేసి కరిచింది. వివరాలు.. ఆర్ఎస్‌లోని హోరబ్ చర్చి ఏరియాలో నివాసముండే అజయ్ ఏడాది కాలంగా ఓ కుక్కను పెంచుకుంటున్నాడు. శనివారం ఉన్నట్టుండి అజయ్‌పై దాడి చేసి గాయపరిచింది. స్నేహితులు అజయ్‌ను గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

వాల్మీకి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా హనుమంతు



యల్లనూరు: వాల్మీకి బోయ సంఘం(ఏపీ వీబీఎస్) రాష్ట్ర కార్యదర్శిగా యల్లనూరుకు చెందిన దొడ్లో హనుమంతును నియమించినట్లు శనివారం రాష్ట్ర జనరల్ సెక్రటరీ క్రాంతి నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా దొడ్లో హనుమంతు మాట్లాడుతూ వాల్మీకి బోయ సంఘాన్ని బలోపేతం చేస్తామన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శి పదవిని అప్పగించినందుకు చిత్తశుద్ధితో పనిచేస్తానని అన్నారు.

తాగునీటి ట్యాంకులు ప్రారంభం


నీటి ట్యాంకును ప్రారంభిస్తున్న ఫయాజ్‌బాషా

తాడిపత్రి అర్బన్: వేసవి కాలం దృష్ట్యా ఫయాజ్ బాషా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నీటి ట్యాంకులను ట్రస్టు చైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత హీరాపురం ఫయాజ్‌బాషా శనివారం ప్రారంభించారు. స్థానిక 1,2వ వార్డుల్లో ఫయాజ్ బాషా ట్రస్టు ద్వారా సుమారు రూ.1.60 లక్షల బోర్లు వేయించి రెండు ట్యాంకులను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ట్రస్టు ద్వారా తాగు నీటి ట్యాంకులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కర్నూలు జిల్లా ఎస్పీగా గుత్తి వాసి



గుత్తి: కర్నూల్ జిల్లా ఎస్పీగా గుత్తికి చెందిన జి.కృష్ణకాంత్ నియమితులయ్యారు. వివరాల్లోకి వెళితే.. గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ఎస్ పల్లికి చెందిన రామాంజనేయులు, వెంకమ్మ దంపతులు కుమారుడు కృష్ణకాంత్. రామాంజనేయులు గుత్తి డీజిల్‌షెడ్‌లో టెక్నీషియన్–1 గా పని చేస్తూ ఇటీవల రిటైర్డ్ అయ్యారు. కృష్ణకాంత్ 2018లో ఐఎఫ్ఎస్‌గా ఎన్నికయ్యారు. అయితే మరోసారి సివిల్స్ పరీక్షలు రాసి ఐపీఎస్ సాధించారు. ఈ క్రమంలో చిత్తూరు, రంపచోడవరం, వేటపాక తదితర ప్రాంతాల్లో ఏఎస్పీగా పని చేశారు. కృష్ణకాంత్ కర్నూల్ జిల్లా ఎస్పీగా నియమితులవడంతో గుత్తికి చెందిన రైల్వే ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ


అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న నారాయణస్వామి

పెద్దవడుగూరు : మిడుతూరు, పెద్దవడుగూరు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులను ఎన్‌సీడీ–సీడీ ప్రోగ్రామ్ అధికారి డా. నారాయణస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలల్లో పౌష్టికాహారాన్ని లబ్ధిదారులకు సక్రమంగా అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలకు ఐరన్ మాత్రలు ఉన్నాయి లేదా అని ఆరా తీశారు. పొగాకు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ అమర్‌నాథ్, హెల్త్ సూపర్‌వైజర్ అమర్‌నాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం

తాడిపత్రి: బొందలదిన్నె గ్రామంలో ప్రమాదవశాత్తు గడ్డివామికి నిప్పంటుకుని పూర్తిగా కాలిపోయింది. బాధితుడి వివరాల మేరకు.. గ్రామానికి చెందిన నాగ సుబ్బరాయుడు తన ఇంటి వద్ద పశువుల కోసం గడ్డివామి వేసుకున్నాడు. ఇంటికి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు కంపచెట్లకు నిప్పుపెట్టడంతో మంటలు గడ్డివామికి వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేశారు. అయితే అప్పటికే గడ్డివామితోపాటు పక్కనున్న సొప్ప కాలి బూడిదయ్యాయి. ఘటనలో రూ.50 వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. సర్పంచు పురుషోత్తంరెడ్డి బాధితుడిని పరామర్శించారు.

నాటి, నేటి పాలనలో తేడా వివరించండి


మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

నార్పల: టీడీపీ, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో తేడాను ప్రజలకు వివరించాలని సచివాలయ కన్వీనర్లు, కో కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులకు రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి సూచించారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని సచివాలయాలు 1, 2, 3, 4తో పాటు గూగూడు, గంగనపల్లి, హెచ్.సోదనపల్లి, బి.పప్పూరు, బండ్లపల్లి సచివాలయాల్లో సచివాలయ కన్వీనర్లు, కో కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వలంటీర్ల వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు ఇంటి గుమ్మం వద్దే అందిస్తున్నారన్నారు. సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా దగ్గరలో ఉన్న సచివాలయాల్లోనే పరిష్కారమయ్యేలా చేస్తున్నారన్నారు. ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నా జగనన్నపై ప్రతిపక్షాల నాయకులు బురద జల్లుతూనే ఉన్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకంతో పాటు ఆ కుటుంబానికి చేకూర్చిన లబ్ధిని వివరించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రఘునాథ్‌రెడ్డి, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ రాగే హరిత, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, సర్పంచు మన్నీల సుప్రియ, ఎంపీపీ నాగేశ్వరావు, ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు, నాయకులు మిద్దె కుళ్లాయప్ప, బాలనాగి శీనా, చికెన్ గోపాల్, శివయ్య, శంకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నంబర్ రాళ్లనూ వదలని 'తమ్ముళ్లు'


జగనన్న కాలనీలోని రాళ్లతో హద్దు ఏర్పాటు చేసుకున్న రైతు

గుత్తి రూరల్: టి.కొత్తపల్లి గ్రామంలో జగనన్న కాలనీలో నిరుపేదలకు ఇచ్చిన ఇంటి స్థలాల్లో నాటిన నంబర్ రాళ్లను గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు అపహరించి పొలం హద్దు రాళ్లుగా ఏర్పాటు చేసుకున్న ఘటన వెలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. ఇళ్లు లేని నిరుపేదలకు గ్రామ శివారులోని సర్వే నంబర్ 97లోని ప్రభుత్వ భూమిలో 43 మందికి ప్రభుత్వం ఇంటి పట్టాలు ఇచ్చి ప్లాట్లకు నంబర్లు కేటాయిస్తూ రాళ్లు ఏర్పాటు చేశారు. అయితే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మాజీ డీలర్ రమణ, చంద్రశేఖర్ జగనన్న లేఔట్‌లోని రాళ్లను తెచ్చుకొని వారి పొలాల హద్దు రాళ్లుగా ఏర్పాటు చేసుకున్నారు. జగనన్న లేఔట్‌లో రాళ్లు తొలగించడంతో ఒకరి ప్లాట్లలోకి ఒకరు ప్రవేశిస్తూ లబ్దిదారులు గొడవ పడుతున్నారు. అదే విధంగా టీడీపీ నాయకులు గ్రామంలోకి వెళ్లే రోడ్డు పక్కన ఉన్న వారి పొలంలో మట్టిని తవ్వేశారు. దీంతో రోడ్డుపై ఒకేసారి రెండు వాహనాలు రాలేని పరిస్థితి నెలకొంది. రెవెన్యూ అధికారులు, పోలీసులు వెంటనే స్పందించి టీడీపీ నాయకులు అపహరించిన రాళ్లను తిరిగి జగనన్న లేఔట్‌లో ఏర్పాటు చేయించాలని పట్టాలు పొందిన వారు, గ్రామస్తులు కోరుతున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం


టాస్ వేస్తున్న మంజునాథ్‌రెడ్డి

గుంతకల్లు రూరల్: క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నక్కనదొడ్డిలో వైఎస్సార్ మెమోరియల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన కర్నూలు జిల్లా మద్దికెర, గుత్తి జట్ల మధ్య జరుగనున్న మొదటిమ్యాచ్‌ను టాస్‌వేసి ప్రారంభించారు. ట్రోఫీ స్పాన్సర్ పత్తి సర్వేశ్వర ప్రసాద్, కిసాన్‌సెల్ జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు శ్రీనివాస్ సాగర్, నక్కనదొడ్డి సుంకన్న, ఆర్గనైజర్స్ హరి, సంపత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. కాగా టోర్నీ మొదటి మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన గుత్తి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 72 పరుగులు సాధించింది. తరువాత బ్యాటింగ్ చేసిన మద్దికెర్ జట్టు 71 పరుగులకు ఆలౌట్ అయింది.

కోళ్ల అపహరణ

పామిడి: స్థానిక గుండప్పరావు కాలనీలో రాముడుకు చెందిన 6 బెర్షె కోళ్లను శుక్రవారం వేకువజామున గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. రూ.12 వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.

కన్యకాపరమేశ్వరి సన్నిధిలో జడ్జి


జడ్జి చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

తాడిపత్రి అర్బన్: తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర్‌రెడ్డి శనివారం స్థానిక కన్యకాపరమేశ్వరి మాతను దర్శించుకున్నారు. మొట్టమొదటిసారిగా జడ్జి ఆలయాన్ని సందర్శించడంతో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా జడ్జి చంద్రశేఖరరెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు జడ్జిని సత్కరించారు.

వ్యక్తి అదృశ్యం


రంగస్వామి

పెద్దవడుగూరు : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ వాసి గూడూరు చిన్నరంగస్వామి అదృశ్యమయ్యాడు. పోలీసుల వివరాల మేరకు..గూడూరు చిన్నరంగస్వామి ఏడాది క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు తెలిసిన చోట్ల గాలించినా ఆచూకీ లభించలేదు. అయితే ఎప్పటికైనా ఇంటికి వస్తాడని ఎదురుచూశారు. అయినా ఆచూకీ లభించకపోవడంతో రంగస్వామి భార్య రాజేశ్వరి శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు నమోదు చేశామని, ఆచూకీ తెలిసిన వారు తన 9440796826 నంబర్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ రాజశేఖరరెడ్డి కోరారు.

కనుల పండువగా సీతారాముల కల్యాణం

పామిడి: స్థానిక పెన్నానదిలో వెలసిన సీతారామ లక్ష్మణాంజనేయ స్వామి ఆవరణలో శనివారం రాత్రి అరికెర బాలన్న కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని కనుల పండువగా సాగింది. ఈ సందర్భంగా సీతారామలక్ష్మణాంజనేయస్వామి ఆలయాల్లోని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితులు మహదేవయ్య, ధనుంజయ శర్మ ఆధ్వర్యంలో సీతారామ ఉత్సవ విగ్రహాలకు మంగళవాయిద్యాల నడుమ కల్యాణోత్సవాన్ని జరిపారు.

భీమిరెడ్డి ఆశయ సాధనకు పాటుపడతాం


ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: పేదప్రజల అభ్యున్నతికి పాటుపడిన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.భీమిరెడ్డి ఆశయ సాధనకు పాటుపడతామని ఆయన తనయులైన గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి పేర్కొన్నారు. భీమిరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం కొనకొండ్ల రోడ్డు భీమా పార్క్‌లో గల భీమిరెడ్డి విగ్రహానికి వారు పూల మాల వేసి నివాళులర్పించారు. నియోజకవర్గం అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. అనంతరం వారు పేదలందరికీ అన్నదానం చేశారు.

మృతుడి కుటుంబానికి రూ.50 ఆర్థికసాయం

గత రెండు నెలల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన కొంగనపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత వెంకటేష్ కుటుంబానికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అండగా నిలిచారు. శనివారం భీమాపార్క్ వద్ద వెంకటేష్ భార్య చంద్రకళకు ఎమ్మెల్యే వైవీఆర్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి రూ.50 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, పార్టీ యువ నాయకుడు సిబి.మంజునాథరెడ్డి, కొంగనపల్లి సర్పంచ్ లక్ష్మిదేవి, ఎంపీటీసీ హరి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మోహన్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి, సోషియల్ మీడియా కన్వీనర్ జయరామిరెడ్డి, నాయకులు రంగనాయకులు, రవి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడు


మాట్లాడుతున్న నిట్టూరు రఘునాథ్‌రెడ్డి

నార్పల: నారా లోకేష్ ఎవడో ఇచ్చిన స్క్రిప్టును బట్టి కొట్టి మాట్లాడేది కాదు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి హితవుపలికారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రోడ్లు వేయలేదని చెబుతున్న నీవు పాదయాత్రలో నడుస్తున్న రోడ్లు ఎవరేశారో తెలుసుకోవాలన్నారు.భూములు కబ్జాలు చేశామని, కమీషన్లు తీసుకున్నామని నిరాధారమైన ఆరోపణలు చేస్తే నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. పాదయాత్ర చేస్తున్నది ప్రజల కోసమా లేక ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వం, ఎమ్మెల్యేలపై బురదజల్లేందుకా అని ప్రశ్నించారు. ఎస్సీ నియోజకవర్గంలో మీరు దళితులకు ఏ మాత్రం ప్రాధాన్యత ఇస్తున్నారో అందరికీ తెలుసన్నారు శింగనమల చెరువు లోకలైజేషన్ చేసిన ఘనత ఎమ్మెల్యే పద్మావతమ్మదేన్నారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు, సొసైటీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, మిద్దె కుళ్లాయప్ప, కో ఆప్షన్ షాబీరా, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను విమర్శించే అర్హత లోకేష్‌కు లేదు

గార్లదిన్నె: సీఎం వైఎస్ జగన్, శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతిని విమర్శించే అర్హత నారా లోకేష్‌కు లేదని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్ర, ఎంపీపీ వెంకటనారాయణ పేర్కొన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. గ్రామాల్లోకి వచ్చేటప్పుడు ఆర్బీకే, సచివాలయం, హెల్త్‌క్లినిక్ భవనాలు కనిపిస్తాయని లోకేష్ అక్కడ సెల్ఫీలు తీసుకుంటే అభివృద్ధి కనిపిస్తుందన్నారు. జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామ్మోహన్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ లక్ష్మినారాయణ ఉన్నారు.

ప్రశాంతంగా 'పది' పరీక్ష

యాడికి: మండలకేంద్రంలో శనివారం పదో తరగతి ఇంగ్లిష్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మండల కేంద్రంలోని 4 కేంద్రాల్లో 774 మందికిగాను 765 మంది పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ కాశెప్ప తెలిపారు. పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బాలనాయక్, ఎస్ఐ కొండయ్య తనిఖీ చేశారు.

పెద్దవడుగూరు : స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల, సరస్వతి ఉన్నత పాఠశాలలో శనివారం ఇంగ్లిష్ పరీక్ష జరిగింది. మొత్తం 471 మంది విద్యార్థులకు గాను 464 మంది పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ రాముడు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

గుత్తి రూరల్: మాముడూరులో వ్యక్తి అనారోగ్యసమస్యలతో శుక్రవారం అర్ధరాత్రి ఆత్మహత్యకు యత్నించాడు. వివరాలు.. గ్రామానికి చెందిన రామాంజనేయులు కొన్ని నెలలుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండేవాడు. పలు ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో మనస్థాపం చెందిన అతడు ఇంట్లో అందరూ నిద్రించిన సమయంలో మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న అతడిని గమనించిన కుటుంబసభ్యులు వెంటనే గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు అనంతపురం తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తికి గాయాలు

పెద్దవడుగూరు : గుత్తిఅనంతపురం సమీపంలోని గేట్స్ కళాశాల వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు.. కర్నూలుకు చెందిన ఆనంద్ శనివారం తన కారులో అనంతపురం నుంచి కర్నూలుకు బయలుదేరాడు. గేట్స్ కళాశాల వద్దకు రాగానే వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఘటనలో ఆనంద్‌కు గాయాలయ్యాయి. కారు ధ్వంసమైంది. బాధతుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

ప్రపంచ శాంతి కోసమే రన్ ఫర్ జీసెస్


గుంతకల్లుటౌన్: ప్రార్థన నిర్వహిస్తున్న పాస్టర్లు




గుత్తిలో రన్ ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం, తాడిపత్రిలో..

గుంతకల్లుటౌన్: ప్రపంచశాంతి కోసం యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ ఫోరమ్ ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసెస్ పేరుతో పరుగు నిర్వహించారు. చర్చి పాస్టర్ల ప్రత్యేక ప్రార్థనల అనంతరం స్థానిక ఆర్‌సీఎం చర్చి నుంచి ప్రారంభమైన ఈ పరుగు సీఎస్ఐ చర్చి వరకు కొనసాగింది. పాస్టర్లు మైఖేల్ శ్యామ్‌సుందర్, జాన్ విజయ్‌కుమార్, సెల్వరాజ్, కెఎస్‌జె.పాల్, సాల్మన్‌రాజ్‌తో పాటు యూసీడబ్ల్యూఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలో ఆదివారం జరుగనున్న ఈస్టర్‌ను పురస్కరించుకుని శనివారం గుత్తి మండల క్రైస్తవ సంఘాల ప్రెసిడెంట్, వైపీ బాబు నేతృత్వంలో రన్ ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుత్తి ఆర్ఎస్‌లోని సీఎస్ఐ చర్చిలో వైపీ బాబుతో పాటు సీఎస్ఐ డివిజనల్ చైర్మన్ పాస్టర్ రెవరెండ్ డేవిడ్ నాయక్, పాస్టర్లు సోల్మన్ బాబు, మోహన్‌బాబు, వాసు అనిల్ కాంత్, జాకోబ్, హ్యారీ, సాల్మన్, జైపాల్ సీఎస్ఐ చర్చి సెక్రటరీ సురేంద్ర బాబు, సీఎస్ఐ ఆర్డీ ఎంబీఏ కాలేజీ డైరెక్టర్ రస్సెల్ కిరణ్, కోశాధికారి ప్రసాద్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం సీఎస్ఐ చర్చి వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎస్ఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ ప్రకాశం జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుత్తి ఆర్ఎస్‌లోని సీఎస్ఐ చర్చి నుంచి సీఎస్ఐ టౌన్ చర్చి వరకు పరుగు నిర్వహించారు. సీఎస్ఐ చర్చి కమిటీ సభ్యులు బింగి బాబు, ప్రతాప్, సునీల్,అబ్రహాం, శ్రీకాంత్, షాలోమ్ రాజ్, చర్చిల యూత్ సభ్యులు పాల్గొన్నారు.

తాడిపత్రి: ఈస్టర్‌ను పురస్కరించుకుని శనివారం పట్టణంలోని అన్ని చర్చిలకు చెందిన క్రైస్తవులు రన్ ఫర్ జీసెస్ కార్యక్యమాన్ని నిర్వహించారు. గుడ్ ఫ్రైడే రోజున ఏసు ప్రభువు పాపుల రక్షణార్థం సిలువపై తన ప్రాణాన్ని అప్పగించడం, తిరిగి మూడో రోజు ఆదివారం మరణాన్ని జయించి తిరిగి పునరుజ్జీవం పొందిన రోజును ఈస్టర్‌గా క్రైస్తవులు ప్రపంచమంతా జరుపుకుంటారు. ఆయన మరణం పాపుల రక్షణ కోసమేనని క్రైస్తవుల విశ్వాసం. అందుకే ప్రభువు కోసం క్రైస్తవులు ఏటా ఈస్టర్ ముందు రోజు రన్ ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఇందులో భాగంగా సుంకులమ్మ పాలెం చర్చి సర్కిల్ నుంచి నందలపాడు చర్చి వరకు పరుగు నిర్వహించారు.